జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 4 | జులై | 2026 ◆ పేజీలు : 5

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే



**ఇల్లందు, జులై 3 (ప్రజాజ్యోతి)** వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. శుక్రవారం ఇల్లెందు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో వర్షాకాల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...




# గ్రామీణ ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయం

- ప్రజల నమ్మకానికి అనుగుణంగా అన్నివిధాలా నియోజకవర్గ అభివృద్ధి
- రూ 2'93 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం కలెక్టరేట్, /పాల్వంచ, జూలై 3,(ప్రజాజ్యోతి)** గ్రామీణ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని వివిధ పథకాలు, గ్రాంట్ల రూపంలో విడుదలైన రూ. 2.93 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని సిసి రోడ్లు, డ్రైన్లు, బిటి రెన్యూవల్స్, ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో గ్రామీణ ప్రధాన రహదార్ల నిర్మాణం ఇప్పటికే తుదిదశకు చేరుకున్నాయని, అంతర్గత రోడ్ల, డ్రైన్లు, బిటి రెన్యూవల్స్ పనులు సైతం ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు ,ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలోనే పనులను చేపడుతూ నిధులను ఖర్చు చేస్తున్నామని అన్నారు, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. తనను నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకానికి

మిగతా 2 లో...

## యూరియా బుకింగ్ యాప్ ను రైతులు వినియోగించాలి - కలెక్టర్ అంకిత్



- టేకులపల్లిలో విస్తృత పర్యటన
- పీఏసీఎస్, ఎస్ ఐఆర్, కేజీబీవీ, జూనియర్ కళాశాల తనిఖీ

**టేకులపల్లి, జూలై 3, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం విస్తృతంగా పర్యటించి బొమ్మనపల్లి పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగులు, 9వ మైలు తండాలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐఆర్) కార్యక్రమం, టేకులపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### ››› యూరియా పంపిణీపై సమీక్ష ...

బొమ్మనపల్లి పీఏసీఎస్ లో యూరియా, ఇతర ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, రైతులు యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా నిల్వల

మిగతా 2 లో...

## ఈవీఎం గోడౌను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 3, (ప్రజాజ్యోతి)** కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థను తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను

మిగతా 2 లో...

## తప్పులు లేకుండా. ఒక్క ఓటు మిస్ కాకుండా చేర్పించాలి. ఈ ఆర్ ఓ,, పిఓ రాహుల్



**గుండాల, జులై 3, ప్రజాజ్యోతి:** పూర్తిస్థాయి వివరాలు తెలుసుకొని తప్పులు లేకుండా, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా నమోదు చేయాలని , పినపాక నియోజకవర్గ ఈ ఆర్ ఓ, భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. ఓటర్ల జాబితా, పారదర్శకత కార్యక్రమంలో భాగంగా గుండాల మండలంలోని రైతు వేదిక లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ కార్యక్రమంలో బిఎల్ఓ లు, సూపర్వైజర్లు శిక్షణ కార్యక్రమంలో తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మండలంలోని పోలింగ్ స్టేషన్లో బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు సమగ్ర సర్వే ఓటర్ జాబితా సవరణలో ఎన్యుమరేషన్ ఫారాలు పూరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు ఇచ్చారు. 2002లో ఓటు ఉన్నవారి కోసం ఒక బాక్స్, 2002 సంవత్సరంలో ఓటు లేని వారి కోసం ఒక బాక్స్ ఉంటుందని, రెండు అంశాలలో ఒకదానిని పరిస్థితిని ఆధారంగా

మిగతా 5 లో...

# తొమ్మిదో మైలు తండాలో ఓటరు జాబితా సవరణపై ఎమ్మెల్యే సమీక్ష




- ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి
- గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక పూర్తి



**టేకులపల్లి, జూలై 03,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని తొమ్మిదో మైలు తండా గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం సందర్శించి పరిశీలించారు. కార్యక్రమం అమలు తీరును బీఎల్ఓను అడిగి తెలుసుకుని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఎమ్మెల్యే, బీఎల్ఏలు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యంతో ముందుకు సాగితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు, కమిటీ సభ్యుల ఎన్నికను గ్రామ ప్రజలు, పార్టీ నాయకుల సమక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, సర్పంచ్ బానోత్ పూర్ణ, మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ ను రైతులు వినియోగించాలి: కలెక్టర్ అంకిత్




(మొదటి పేజీ తరువాయి...)
వివరాలు తెలుసుకోవడంతో పాటు ముందస్తుగా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**››› ఎస్ ఐఆర్ పై ఆదేశాలు ...**

9వ మైలు తండాలో ఎస్ ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయాలని, మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని బీఎల్ వోలకు సూచించారు.

**››› కేజీబీవీలో తనిఖీ ....**

కేజీబీవీ, జూనియర్ కళాశాలలో భోజన వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. పనిచేయని ఆర్వో ప్లాంట్ ను వెంటనే మరమ్మతు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి విద్యా సౌకర్యాలు, హాస్టల్ వసతులు, అభ్యాస స్థాయిపై వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనలో తహసీల్దార్ వీరభద్రం, ఎంఈఓ జగన్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయం



(మొదటి పేజీ తరువాయి...)
అనుగుణంగా, వారి ఆకాంక్షల మేరకు నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు, కేటీపీఎస్ విస్తరణ, పాల్వంచ స్థలాల క్రమబద్దీకరణ, విమానాశ్రయం, ఓఆర్ రోడ్లు, పరిశ్రమను అభివృద్ధి తదితర వాటిపై ప్రేత్యేక ద్రుష్టి సారించడం జరిగిందని, వాటిని సాధించి ప్రజలకు బహుమతిగా ఇచ్చేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాధం, నయుం ఖురేషి, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న తహసిల్దార్ దారా ప్రసాద్, పంచాయతీ రాజ్ డి ఈ రాజశేఖర, సీపీఐ నాయకులు కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, వైఎస్ గిరి, వేములపల్లి శ్రీనివాసరావు, ఆలపాటి ప్రసాద్, దారా శ్రీను, చల్ల కృష్ణ, సమ్మయ్య, వెంకట ముత్యం, వాసు, అమృత రావు, సర్పంచులు, ఉపసర్పంచులు, వివిధ శాఖల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి నూతన ఎస్ ఐ తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు





**టేకులపల్లి, జూలై 3 ప్రజాజ్యోతి:** టేకులపల్లి పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ కె. తిరుపతిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, భట్టి యువసేన ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, భట్టి యువసేన నాయకుడు నవీన్ కుమార్ దంతోజు తదితరులు ఎస్ ఐతో సమావేశమై మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి పోలీసు–ప్రజల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




(మొదటి పేజీ తరువాయి...)
కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్ లోకి అనుమతించరాదని అధికారులకు, భద్రతా సిబ్బందికి సూచించారు. అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)
ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా "డ్రై డే–ఫ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించాలని, గ్రామ పంచాయతీల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. పంచాయతీరాజ్, వైద్య, ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను నివారించాలని కోరారు.ప్రస్తుతం వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు పత్తి, మొక్కజొన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. చెరువుల కట్టలు దెబ్బతినకుండా ఇరిగేషన్ అధికారులు ముందస్తు ప్రణాళికతో అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వర్షాల కారణంగా కల్వర్టులు, కాల్వలు దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే విద్యుత్ అంతరాయం తలెత్తకుండా అవసరమైన సామగ్రి, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భానోత్ రాంబాబు, తహసీల్దార్ షాఖాసీం, ఎంపీడీఓ ధన్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

- ఆరోగ్య పర్యవేక్షకులు మరింత సమర్థవం తంగా పనిచేయాలి
- డి ఎం అండ్ హెచ్ ఓ తుకారాం రాథోడ్





**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 3, (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని, అదేవిధంగా ఆరోగ్య పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా వైద్య శాఖ అధికారి తుకారం రాథోడ్ పలువురు వైద్యులను ఆదేశించారు శుక్రవారం జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు, వార్డుల స్థాయిలో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా వైద్యులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, వైరల్ జ్వరాలు, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యాంటీ లార్వల్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీలు , ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.జ్వరాల సర్వేలు, ఇంటింటి సందర్శనలు, వ్యాధుల పర్యవేక్షణ, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని తెలిపారు. రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి గర్భిణీని ప్రారంభ దశలోనే నమోదు చేసి అన్ని ఏఎన్‌సీ సేవలు అందించాలని, అధిక ప్రమాద గర్భిణీలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగేలా గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు.పూర్తి వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని సాధించాలని, హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి అర్హులైన బాలికలకు టీకాలు అందేలా చూడాలని సూచించారు.క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా లక్షణాలు ఉన్న ప్రతి వ్యక్తి నుండి కఫ నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని, రోగులను త్వరగా గుర్తించి చికిత్స పూర్తయ్యే వరకు పర్యవేక్షించాలని తెలిపారు. నిక్షయ్ పోషణ్, యాక్టివ్ కేస్ ఫైండింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.కుష్ఠ వ్యాధి నిర్మూలనలో భాగంగా చర్మంపై తెల్లటి లేదా స్పర్శ తెలియని మచ్చలు, నరాల సమస్యలు వంటి లక్షణాలు ఉన్న వారిని ముందుగానే గుర్తించి పరీక్షలు నిర్వహించాలని, బాధితులకు ఉచిత చికిత్స అందించాలని, సమాజంలో అపోహలు, వివక్షను తొలగించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఆరోగ్య విద్యా బోధకులు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రజా సమావేశాల్లో ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మూఢనమ్మకాలు, దుష్ప్రచారాలు, పుకార్లు, చేతబడులు వంటి అవాస్తవ నమ్మకాల వల్ల కలిగే ఆరోగ్య నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు శాస్త్రీయ వైద్యం మాత్రమే సరైన మార్గమనే విశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు.పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, టీకాల ప్రాధాన్యత, రక్తహీనత నివారణ, యుక్తవయస్సు ఆరోగ్యం, మహిళల ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, జనరిక్ మందుల వినియోగంపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించి దృష్టి సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించాలని, అవసరమైన వారికి కళ్లద్దాలు అందించి, చికిత్స అవసరమైతే సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు. వృద్ధులు, మధుమేహ రోగులు తదితర ప్రమాద వర్గాలకు కూడా కంటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.

ఈ–ఔషధి ద్వారా మందుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని, ఈ–ఆరోగ్యం పోర్టల్‌లో అన్ని సేవలు, నివేదికలను సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు.సికిల్ సెల్ అనీమియా నియంత్రణ కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించి, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సికిల్ సెల్ స్క్రీనింగ్ నిర్వహించాలని, పాజిటివ్‌గా గుర్తించిన వారికి నిర్ధారణ పరీక్షలు, జన్యు సలహా, క్రమానుగత వైద్య పర్యవేక్షణ, అవసరమైన చికిత్స అందించాలని సూచించారు.

అనంతరం జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో వ్యాక్సిన్ రివెంటబుల్ డిసీజెస్ సర్వెలెన్స్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ,ఆరోగ్య అధికారి మాట్లాడుతూ... పోలియో కంఠసర్పి కోరింత దగ్గు, నియోనేటల్ ధనుర్వాతం, సంబంధిత అనుమానిత లేదా నిర్ధారిత కేసుల సమాచారాన్ని వెంటనే జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ కార్యాలయానికి నివేదించాలని సూచించారు. అదేవిధంగా అనుమానిత పోలియో కేసులు గుర్తించిన వెంటనే సమాచారాన్ని అందజేయాలని ఆదేశించారు.జిల్లాలోని స్పెషలిస్ట్ వైద్యులతో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు జిల్లా కార్యాలయానికి అందించాలని తెలిపారు. డెంగ్యూ నిర్ధారణ విషయంలో ర్యాపిడ్ టెస్ట్‌లో పాజిటివ్ రావడం లేదా ప్లేట్‌లెట్స్ తగ్గడం మాత్రమే ఆధారంగా డెంగ్యూ అని నిర్ధారించకూడదని స్పష్టం చేశారు. అలాంటి రోగులను ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసి, నిర్ధారణ పరీక్షల ద్వారా డెంగ్యూ నిర్ధారితమైన తర్వాత మాత్రమే కేసుగా నమోదు చేసి చికిత్స అందించాలని సూచించారు.ఫీల్డ్ స్థాయిలో ప్రతి ఆరోగ్య పర్యవేక్షకుడు క్రమం తప్పకుండా పర్యటిస్తూ ఆరోగ్య కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించాలని, అన్ని సూచికల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని డా. తుకారాం రాథోడ్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, డిప్యూటీ జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డా. శ్రీధర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు ప్రసాద్, ప్రతాప్, దినేష్, రాకేష్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో నాగలక్ష్మి,ఆరోగ్య బోధకులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఇతర ఆరోగ్య సిబ్బంది జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

# జూలై 10 విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

- విద్యార్థుల హక్కుల సాధనకు ఉద్యమిద్దాం: పీడీఎస్‌యూ




**టేకులపల్లి, జూలై 3,ప్రజాజ్యోతి:** జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బుర్ర వీరభద్రం పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల టేకులపల్లి వద్ద వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు,ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరుతూ జూలై 10 బంద్‌కు విస్తృత మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేద మహిళకు ఆర్థిక సాయం



**చర్ల, జూలై 03:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన సోయం రమ (44) ఇటీవల దుమ్ముగూడెం–సీతానగరం గ్రామం సమీపంలో జరిగిన మోటార్‌సైకిల్ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మంలోని ప్రసూన న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పేదరికం కారణంగా చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులు "మీకోసం మేమున్నాం" టీంను ఆశ్రయించారు.దీంతో సంస్థ సభ్యులు ఫండ్ రైజింగ్ నిర్వహించి రూ.13 వేల విరాళాలను సేకరించారు. ఈ మొత్తాన్ని శుక్రవారం చర్లలోని "మేమున్నాం" కార్యాలయంలో సంస్థ సభ్యుడు చింతలపాటి అశోక్ గౌడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు, విపత్తుల సమయంలో పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటాయని అలాంటి సమయంలో సమాజం నుంచి అందే చిన్నపాటి ఆర్థిక సాయం కూడా వారికి ఎంతో ధైర్యాన్ని భరోసాను ఇస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైన మేరకు ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందించి సహకరించిన ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మికి సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డి తాతారావు, జవ్వాది సతీష్, గొట్టిపాటి శ్రీనివాసరావు, బూహ్యావరపు ప్రతాప్, కవ్వాల రాము, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్, సొల్లంగి నాగేశ్వర రావు, ఇర్ప పెద్ద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం తెలంగాణ రాష్ట్ర రైతులకు ఒక వరం

- పాల్వంచ సొసైటీలో సహకార వారోత్సవాల్లో రైతులతో ముఖాముఖిలో పాల్గొన్న కొత్వాల




**కొత్తగూడెం కలెక్టరేట్ / పాల్వంచ, జులై 2, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం ఒక వరమని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకార వారోత్సవాలు జూన్ నెల 29 నుండి జూలై 6 వరకు నిర్వహించనున్న నేపధ్యంలో శుక్రవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అందుతున్న సేవలను తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు పంపిణీ, సబ్సిడీ ధరలపై విత్తనాల పంపిణీ, ఎం. ఆర్.పి ధరలకు ఎరువుల పంపిణీ, సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్, రైతు రుణమాఫీ, వంటి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల రూపాయలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. సహకార వారోత్సవాల్లో రైతులు పాల్గొని సొసైటీ సేవలను పొందాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎ.లక్ష్మీ హరిత, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహన్ రావు, కనగాల నారాయణరావు, సామ జనార్దన్ రెడ్డి, జరబణ సీతారాం బాబు, యర్రంశెట్టి మధుసూదన్ రావు, భూక్యా కిషన్, సొసైటీ సి.ఇ.ఓ. జీ లక్ష్మీనారాయణ, లక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.



# పోదెం సుక్కమ్మకు ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళి



**టేకులపల్లి, జూలై 3,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని బోడు గ్రామంలో పోదెం సుక్కమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు.ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బోడు గ్రామ సర్పంచ్ పోదెం స్వరూప–సుధీర్ దంపతులను,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

- ఓటరు వివరాలు తప్పనిసరిగా ధృవీకరించుకోండి
- ఎస్.జె.కె. అహ్మద్





పాల్వంచ, జూలై 3: ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె. అహ్మద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం పాల్వంచ పట్టణంలోని 7వ డివిజన్, 6వ డివిజన్, మార్కెట్ ఏరియా, అంబేద్కర్ సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, ఎన్యూమరేషన్ ఫారాల భర్తీతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్‌లో అనుసరించాల్సిన విధివిధానాలను వివరించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఓటరు వివరాల ధృవీకరణ, కుటుంబ వివరాల అనుసంధానం, ముసాయిదా ఓటరు జాబితా పరిశీలన, క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు వంటి అంశాలపై ప్రజలకు సమగ్ర సమాచారాన్ని అందించారు. కుటుంబంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు వివరాల్లో ఏవైనా పొరపాట్లు లేదా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిదిద్దుకోవాలని, నిర్దేశిత గడువులోగా అవసరమైన దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్.జె.కె. అహ్మద్ పిలుపునిచ్చారు.

## సింగరేణి అధికారుల పోరాటానికి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ సంఘీభావం



**కొత్తగూడెం (సింగరేణి), జూలై 3, ప్రజాజ్యోతి :** పీఆర్‌పీ నిలుపుదలకు నిరసనగా సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.కల్లోజి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సింగరేణి యాజమాన్యం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. సంస్థ అభివృద్ధిలో అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను ఎక్కువకాలం పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించి అధికారుల్లో నెలకొన్న అసంతృప్తిని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారుల సంఘం నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్ఏఈఈ, 8వ అఖిల భారత సదస్సును విజయవంతం చెయ్యండి

- జులై 5న నేషనల్ ఫెడరేషన్ ఆటామిక్ ఎనర్జీ ఎంప్లాయ్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు



**అశ్వాపురం, జూలై 3, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల గౌతమ్ నగర్ కాలనీలోని అతిది గృహం నందు రిసెప్షన్ కమిటీ చైర్మన్ గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కూరపాటి శ్రీను మాట్లాడుతూ జులై 5వ తేదీన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఎంప్లాయిస్ స్టేషన్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం గౌతమ్ నగర్ లోని తరంగణి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేయనున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా రాబోయే మూడేళ్లకు నూతన కమిటీ ఏర్పాటు పై చర్చ అదేవిధంగా అటామిక్ ఎనర్జీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఏ జనరల్ సెక్రెటరీ కె వి రాజు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ బాబు, ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాయల రాజేష్, ఆఫీస్ సెక్రటరీ ఎస్ కే హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో హరితోదయ కార్యక్రమం

- విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం
- పర్యావరణ పరిరక్షణే లక్ష్యం
- శ్రీ చైతన్యలో హరితోదయ కార్యక్రమం
- వ్యాసరచన, చిత్రలేఖనం, ర్యాలీతో హరితోదయ వేడుకలు




**పాల్వంచ, జూలై 3, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలం కాంట్రాక్టర్స్ కాలనీలో గల శ్రీ చైతన్య స్కూల్‌లో శుక్రవారం హరితోదయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు, మొక్కల నాటడం, అవగాహన ర్యాలీ వంటి కార్యక్రమాలు చేపట్టారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీ–ఇన్‌చార్జ్ నాగబాబు, ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక, ప్రీ–ప్రైమరీ ఇన్‌చార్జ్ శిరీషతో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో కంటి దవఖాన

- ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**ఆళ్లపల్లి జులై 3(ప్రజాజ్యోతి )** మండల కేంద్రంలోని భగత్ సింగ్ సెంటర్లో దేవ్ విజన్ సెంటర్ అండ్ ఆప్టికల్స్ ప్రారంభోత్సవానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో కంటి దవాఖాన పెట్టడం వలన ఇక్కడ ప్రజలు సుధూర ప్రాంతాలకు పోకుండా ఇక్కడే కంటి పరీక్షలు చేసుకుని అవసరమైన కళ్ళజోళ్ళు ఇవ్వడం వలన ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అలాగే ఇక్కడ ప్రజలు ఆర్థికంగా వెనకబడి ఉండడం వల్ల బీద ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత ఆపరేషన్లు నిర్వహించే విధంగా యాజమాన్యం దృష్టిసారించాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆళ్లపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గంగమ్మ తల్లి ఆలయానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, ప్రొప్రైటర్ కండె దేవేందర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జ పగడయ్య, వార్డు సభ్యులు సీత,సిపిఐ నాయకులు మలిపెద్ది లాజర్, ముక్తార్ పాషా, గుంతోజు శివ, ముస్తాక్, కందిమల్ల రాజు, నరెడ్ల బిక్షం, కసనబయన నరేష్, ఎల్లబోయిన ఉప్పలయ్య, రేసు సురేందర్ గోగ్గల రాజేందర్ శ్రీరామ్ హరీష్ నాతిదుర్గేష్ కుంట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగం తగ్గిద్దాం

- కొమ్ముగూడెం జెడ్పీహెచ్ ఎస్ లో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం

**పాల్వంచ, జూలై 3, ప్రజాజ్యోతి:** ప్రపంచ వ్యాప్తంగా జూలై 3న నిర్వహించే అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండలంలోని కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లాస్టిక్ సంచుల వినియోగం వల్ల పర్యావరణానికి, సముద్ర జీవులకు, జంతుజాలానికి, మానవ ఆరోగ్యానికి కలిగే తీవ్ర నష్టాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ పునర్వినియోగపరచదగిన పర్యావరణహిత సంచులను ఉపయోగించాలని సూచించారు.మొదటిసారిగా 2009 జూలై 3న నిర్వహించిన ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడం, ప్రజల్లో ప్లాస్టిక్ కాలుష్యంపై చైతన్యం పెంపొందించడం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం అని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు దూరంగా ఉండి...

# భవిష్యత్తును కాపాడుకోండి

- సీఐ తిరుపతి

**గుండాల జులై 3 ప్రజా జ్యోతి** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని గుండాల సీఐ శ్రీపతి తిరుపతి అన్నారు. శుక్రవారం మండలంలోని దామర్తోగు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ తిరుపతి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ జీవితాలను సక్కదిద్దుకోవాలన్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా ప్రమాదాలు జరిగి కుటుంబాలకు తీయురా అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఆన్లైన్ మోసాలకు, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కల్పించారు. పిల్లల భద్రతపై ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలన్నారు. ప్రజలు సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ముందుంటుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత శిఖరాలను సాధించాలని కోరారు విద్యార్థులకు బ్యాగులు గొడుగులు అందజేశారు ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన హెచ్పిసిఎల్ డీజీఎం



**కొత్తగూడెం కలెక్టరేట్ / పాల్వంచ, జులై 2,(ప్రజా జ్యోతి)**పాల్వంచలోని స్థానిక నవభారత్ హెచ్పి గ్యాస్ ఏజెన్సీని విజయవాడ హెచ్పిసిఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కోమర శ్రీనివాసు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు , ఈ సందర్భంగా ఆయన వినియోగదారులకు అందిస్తున్న సేవలు, పరిపాలనా విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, గ్యాస్ సిలిండర్ల నిల్వలు, గ్యాస్ బుకింగ్ విధానం, వినియోగదారులకు సకాలంలో సిలిండర్ల సరఫరా, డెలివరీ వ్యవస్థ, వినియోగదారుల భద్రతా ప్రమాణాల అమలు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా గ్యాస్ వినియోగదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పాత గ్యాస్ పైపులను సకాలంలో సురక్ష పైపులతో మార్చే ప్రక్రియ, ప్రతి వినియోగదారుకు భద్రతా అవగాహన కల్పించే చర్యలు, వినియోగదారుల ఈ-కేవైసీ నమోదు పురోగతి, హెచ్. పి. సి. యల్ మార్గదర్శకాల అమలు వంటి అంశాలను సమీక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడంతో పాటు భద్రతా ప్రమాణాలను రాజీపడకుండా అమలు చేయాలని సూచించారు.తనిఖీ అనంతరం డిప్యూటీ జనరల్ మేనేజర్ లు కోమర శ్రీనివాసు, రాహుల్ సింగ్ లు మాట్లాడుతూ, పాల్వంచ నవభారత్ హెచ్పి గ్యాస్ ఏజెన్సీలో అన్ని కార్యకలాపాలు నిబంధనలకు అనుగుణంగా నిర్దిష్ట సమయం లో సక్రమంగా నిర్వహిస్తున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ, స్టాక్ నిర్వహణ, వినియోగదారులకు సేవలందించడం, భద్రతా ప్రమాణాల అమలు, ఈ-కేవైసీ ప్రక్రియ తదితర అంశాలు సక్రమంగా ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని స్థానిక హెచ్. పి. గ్యాస్ ఆఫీసు మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ కు సూచించారు.ఏజెన్సీ నిర్వహణలో సమర్థవంతంగా పని చేస్తున్న మేనేజర్ లు అనంతుల లక్ష్మీనారాయణను, ఆఫీసు సిబ్బంది రజిత, నరేష్, ప్రకాష్, రాజాబాపు లను డీజీఎం శ్రీనివాసులు, రాహుల్ సింగ్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏరియా సేల్స్ మేనేజర్ పవన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ



**దమ్మపేట,జూలై.03(ప్రజాజ్యోతి):** దమ్మపేట తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు ఎస్.కే. మస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ కుమార్ మాట్లాడుతూ, వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంతో పాటు ట్రాఫిక్ నియమాలను అనుసరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.సర్పంచ్ పగడాల రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను మాట్లాడుతూ, మెకానిక్‌లు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మాజీ సర్పంచ్ దారా యుగంధర్ మాట్లాడుతూ, కార్మికుడి శ్రమ సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని, మెకానిక్‌లను గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్మికుల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఎస్సై రాజేష్ కుమార్, సర్పంచ్ పగడాల రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను, మాజీ సర్పంచ్ దారా యుగంధర్ లను యూనియన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు లోకేష్, కడార్ల శ్రీనివాసాచారి, రొక్కాల అనిల్ కుమార్, నందిగం పాండు, జానీ, బాజీ, నవీన్, భాను తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా ఒక్క ఓటు మిస్ కాకుండా చేర్పించాలి. ఈ ఆర్ ఓ,, పిఓ రాహుల్

(మొదటి పేజీ తరువాయి...)

నిర్ణయించుకొని ఎన్యుమరేషన్ నింపాలన్నారు. దీనిపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఎలిమినేషన్ వారాలలో ఎలాంటి తప్పులు లేకుండా ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా నింపాలని కోరారు ఇన్నోవేషన్ ఫారం పై పూర్తి స్థాయి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పి వి టి జి అధికారి గన్యా నాయక్, కాంతయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ డ్యూటీలు, బి ఆర్ ఓ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ.. ఉద్యోగాలకు బాట

- ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో పలు కోర్సులు
- గిరిజన నిరుద్యోగులు అవకాశాన్ని వినియోగించుకోవాలి: కాక రమేష్



**దమ్మపేట,జూలై.03(ప్రజాజ్యోతి)** : అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాలకు చెందిన గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు దమ్మపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం,సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) భద్రాచలం ఆధ్వర్యంలో, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో అశ్వారావుపే ట నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న గిరిజన భవ న్‌లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల గిరిజన నిరుద్యోగ యు వతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరా రు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, బ్యూటీ థెరపిస్ట్, కన్సైన్‌మెంట్ బు కింగ్ అసిస్టెంట్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్ట్ ఫోలియో మేకప్ ఆర్టిస్ట్ వంటి కో ర్సుల్లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.అదనంగా ఎంఎస్ ఆఫీస్, కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, మాక్ ఇంటర్వ్యూలపై కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నా రు.శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు, శిక్షణ పూర్తయిన త ర్వాత గుర్తింపు పొందిన సర్టిఫికెట్‌తో ప్రము ఖ కం పెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కాక రమేష్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9553323641ను సంప్రదించాలని సూచించారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి





**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 2, (ప్రజా జ్యోతి )** పాల్వంచ రెవెన్యూ పరిధిలోని మందకొడిగా సాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బట్టు మురళి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావువులు శుక్రవారం తాసిల్దార్ దారా ప్రసాదను కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు బి ఎల్ ఓ సహాయకులను నియమించాలని, స్వయం సహాయక సంఘాలు , వాలంటీర్ల సహకారం తీసుకోవాలని, బి ఎల్ ఎ లకు 2002 ఓటర్ జాబితాలు ఇవ్వాలని, అధికారులు క్షేత్ర స్థాయి లో నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్, బద్ది కిషోర్, రాము , 7 వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి ఓలపల్లి రాంబాబు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉపేందర్, లోగాని మురళి తదితరులు.